# NEWSLETTER
## Nov 20, 2022

**Sri Ramakrishna Seva Samithi**
**Bapatla - 522101**
**www.unworldliness.org**

WWW.UNWORLDLINESS.ORG



మధ్యాంధ్ర రామకృష్ణ వివేకానంద భావ ప్రచార పరిషత్

# మూడవ భక్త సమ్మేళనం, సంస్థాగత సమావేశం

**నవంబరు 11, 12, 13 తేదీలు, 2022.**

# నివేదిక

మధ్యాంధ్ర రామకృష్ణ వివేకానంద భావ ప్రచార పరిషత్ మూడవ భక్త సమ్మేళనం, సంస్థాగత సమావేశం బాపట్ల శ్రీరామకృష్ణ సేవా సమితి వేదికగా 2022 నవంబరు 11, 12, 13 తేదీలలో జరిగాయి. బాపట్ల, కర్లపాలెం, చీరాల సేవా సమితులు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు ఐదు వందల మంది భక్తులకు పైగా పాల్గొన్నారు.

ఈ సభలలో వరిష్ఠ సాధువులు
పూజ్య స్వామి ఆత్మవిదానందజీ మహరాజ్,
(బెంగుళూరు)తోపాటు,
పూజ్య స్వామి సుకృతానందజీ, తిరుపతి,
పూజ్య స్వామి బోధమయానందజీ, హైదరాబాదు,
పూజ్య స్వామి వినిశ్చలానందజీ, రాజమండ్రి,
పూజ్య స్వామి స్వసంవేద్యానందజీ, విశాఖపట్టణం,
పూజ్య స్వామి వేదవిద్యానందజీ, రాజమండ్రి,
పూజ్య స్వామి పరిజ్ఞేయానందజీ, హైదరాబాదు,
పూజ్య స్వామి యోగీశానందజీ, హైదరాబాదు,
పూజ్య స్వామి భీతిహరానందజీ, కడప,
పూజ్య స్వామి సేవ్యానందజీ, విజయవాడ,
పూజ్య స్వామి రఘునాయకానందజీ, చెన్నై,
పూజ్య స్వామి సన్నివాసానందజీ, కడప;

గుంటూరు రామకృష్ణ శారదా మిషనుకు చెందిన
పూజ్య ప్రవ్రాజిక బోధమయప్రాణ మాతాజీ,
పూజ్య ప్రవ్రాజిక దివ్యాత్మప్రాణ మాతాజీ
పాల్గొన్నారు.

11వ తేదీ మొదటి రోజు నాడు, పాఠశాల, కళాశాల విద్యార్థుల కోసం సమావేశాలు జరిగాయి. స్థానిక రోటరీ కళ్యాణ మండపంలో పాఠశాల విద్యార్థుల కోసం 'ఏకాగ్రత మీద పట్టు సాధించండి!' అనే అంశం మీద "రేపటి పౌరుల సమావేశం" జరిగింది. అందులో పూజ్య స్వామి సుకృతానందజీ, పూజ్య స్వామి బోధమయానందజీ, పూజ్య స్వామి సన్నివాసానందజీ పాల్గొన్నారు. స్థానికంగా 5 పాఠశాలల నుంచి పాల్గొన్న 500 మంది విద్యార్థులకు, 'మనసును ఎలా అదుపు చేసుకోవాలో, ఏకాగ్రతను ఎలా సాధించాలో' పూజ్య స్వామీజీలు వివరించారు. ఇదే కార్యక్రమంలో బాపట్ల సమితి బాలురు మల్లఖంబ్ విన్యాసాలను ప్రదర్శించారు.








అదే రోజు, స్థానికంగా "టేక్ కంట్రోల్ ఆఫ్ యువర్ లైఫ్!" "మీ చెప్పుచేతల్లో మీ జీవితం!" అనే అంశం మీద ఐదు కళాశాలలలో సమావేశాలు జరిగాయి. స్థానిక బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి పూజ్య స్వామి బోధమయానందజీ మహారాజ్ ప్రసంగించారు. స్థానిక వ్యవసాయ కళాశాలలో వ్యవసాయ కళాశాల, వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల, ఆహార శాస్త్ర కళాశాలల విద్యార్థులను ఉద్దేశించి పూజ్య స్వామి రఘునాయకానందజీ ప్రసంగించారు. స్థానిక మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన సభలో పూజ్య ప్రవ్రాజిక బోధమయప్రాణ మాతాజీ, పూజ్య ప్రవ్రాజిక దివ్యాత్మప్రాణ మాతాజీ పాల్గొన్నారు. కర్లపాలెంలోని మంతెన వెంకటపతిరాజు డిగ్రీ కళాశాలలో పూజ్య స్వామి సుకృతానందజీ, పూజ్య స్వామి సన్నివాసానందజీ ప్రసంగించారు. చీరాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూజ్య స్వామి రఘునాయకానందజీ ప్రసంగించారు.

అదే రోజు, సాయంత్రం 6.30కు స్థానిక శారదాపురి గ్రామంలో పోలేరమ్మ దేవాలయంలో గ్రామస్థులతో సత్సంగం ఏర్పాటు చేయబడింది. (శారదాపురి గ్రామం 1977 నవంబరు 19 తుఫాను తర్వాత రామకృష్ణ మిషన్, బాపట్ల సమితి వారిచే సంయుక్తంగా నిర్మించబడినది. 99 ఇళ్ళు, పోలేరమ్మ దేవాలయం నిర్మించబడ్డాయి. దేవాలయ సంరక్షణతోపాటు, సమితి ఇక్కడ తరచుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది.) పూజ్య స్వామి ఆత్మవిదానందజీ, పూజ్య స్వామి సుకృతానందజీ, పూజ్య స్వామి బోధమయానందజీ, పూజ్య స్వామి సన్నివాసానందజీ ఈ కార్యక్రమంలో పాల్గొని ఉపన్యసించారు. గ్రామస్థులచే భజన, ప్రసాదవితరణ జరిగాయి.

12వ తేదీ ఉదయం సమితి ధ్యాన మందిరంలో 7 గంటలకు పూజతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. 9 గంటల నుంచి సీతాకల్యాణం కథ మీద గొర్రెల రాము బృందం వారిచే బుర్రకథ జరిగింది.

11 గంటలకు ప్రారంభ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆహ్వాన కమిటీ గౌరవ అధ్యక్షులు శ్రీ మంతెన దశరథ మహారాజు గారు స్వాగత వచనాలు పలికారు. పూజ్య స్వామి ఆత్మవిదానందజీ మహారాజ్ వారు ప్రారంభోపన్యాసం చేశారు. నిర్వహణా కార్యదర్శి శ్రీ బేతాళం శ్రీనివాసరాజు స్వాగతోపన్యాసం చేశారు. సమితి నూతన ప్రచురణ "స్నేహం" పుస్తకాన్ని, కర్నూలు భక్తసమ్మేళనం కరపత్రాన్ని పూజ్య స్వామి ఆత్మవిదానందజీ మహారాజ్ వారు ఆవిష్కరించారు. పూజ్య స్వామి వినిశ్చలానందజీ, అధ్యక్షులు, రామకృష్ణ మఠం, రాజమండ్రి వారు అధ్యక్షోపన్యాసం చేశారు. పూజ్య స్వామి సుకృతానందజీ, కడప, పూజ్య స్వామి బోధమయానందజీ, హైదరాబాదు, పూజ్య స్వామి స్వసంవేద్యానందజీ, విశాఖపట్టణం, పూజ్య స్వామి భీతిహరానందజీ, కడప, ఆశీః పూర్వకభాషణలు చేశారు. బాపట్ల సమితి బాలవిహార్ బాలురచే మల్లఖంబ్ విన్యాసాలతో ప్రారంభ సమావేశం ముగిసింది.

రెండవ సమావేశంగా మహిళా సమావేశం జరిగింది. అందులో పూజ్య ప్రవ్రాజిక బోధమయప్రాణ మాతాజీ, శ్రీమతి ముదునూరి మాధవి, శ్రీమతి నాయని జ్యోత్స్న ఉపన్యసించారు. సమితి బాలవిహార్ బాలికలు మల్లఖంబ్ విన్యాసాలు చేశారు. యతిపూజతో ఈ సమావేశం ముగిసింది.















మధ్యాహ్నం రెండున్నర నుంచి 6 గంటల వరకు సమితి ధ్యాన మందిరంలో మధ్యాంధ్ర రామకృష్ణ వివేకానంద భావ ప్రచార పరిషత్ సంస్థాగత సమావేశం జరిగింది. అందులో అధ్యక్షులుగా పూజ్య స్వామి వినిశ్చలానందజీ మహరాజ్, ఉపాధ్యక్షులు పూజ్య స్వామి సేవ్యానందజీ మహరాజ్, అతిథిగా పూజ్య స్వామి సుకృతానందజీ మహరాజ్, బేలూరుమఠ ప్రతినిధిగా పూజ్య స్వామి భీతిహరానందజీ మహరాజ్ పాల్గొన్నారు. కన్వీనర్ శ్రీ విస్సాప్రగడ సత్యహరి, మారుటేరు, కార్యక్రమాన్ని నిర్వహించారు.

బాపట్ల సమితి కార్యదర్శి శ్రీ అమిరపు నటరాజన్ పరిషత్తుకు నూతన కన్వీనరుగా ఎన్నుకోబడ్డారు. సమితులకు సంబంధించిన రకరకాల విషయాలు, సమస్యలను చర్చించడంతో పాటు తరువాతి అర్ధవార్షిక సమావేశం వేదికను మచిలీపట్టణంగా నిర్ణయించారు.

సాయంత్రం నాలుగు గంటలకు మూడవ సమావేశం జరిగింది. అందులో పూజ్య స్వామి సుకృతానందజీ "తీర్థయాత్రల ప్రయోజనం", పూజ్య స్వామి బోధమయానందజీ "భగవద్భక్తి - ధైర్యసాహసాలు", బేతాళం శ్రీనివాస రాజు, సహకార్యదర్శి, రామకృష్ణ సేవాసమితి, బాపట్ల - "బాపట్ల సమితి ఆణిముత్యాలు", పూజ్య స్వామి స్వసంవేద్యానందజీ "కర్మయోగ సారం" అనే అంశాల మీద ప్రసంగించారు. ఆ తరువాత యతిపూజ జరిగింది.

సాయంత్రం ఆరాత్రికం, భజన, పూజ్య స్వామి ఆత్మవిదానందజీ మరియు పూజ్య స్వామి భీతిహరానందజీ వారలచే నిర్వహించబడ్డాయి.

ఆ తర్వాత శ్రీ భాగి నారాయణ శాస్త్రి బృందం, హైదరాబాద్, వారిచే భక్తి గీత సంగీత కార్యక్రమం నిర్వహించబడింది.

13వ తేదీ ఉదయం ఆరున్నర గంటలకు ఉషోదయ సమావేశంతో సభ తిరిగి ప్రారంభమైంది. శారదాష్టోత్తర శతనామ స్తోత్ర పఠనం, భజన జరిగాయి.

ఉదయం 8:30 కు నాలుగవ సమావేశంలో ముందుగా బాపట్ల సమితి బాలవిహార్ విద్యార్థులు భగవద్గీత పఠనం చేశారు. బాపట్ల సమితి నిర్వహిస్తున్న యోగా కోర్సులలో ఉత్తీర్ణులైన వారికి స్వామీజీల చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. శ్రీ సంతోష్ కుమార్ గారి ఆధ్వర్యంలో బాల విహార్ విద్యార్థులు రెండు వందల యోగాసనాలు వేసి చూపించారు. ఆ సమావేశంలో పూజ్య స్వామి వినిశ్చలానందజీ మహరాజ్, "నామభజన, సంకీర్తనల ప్రయోజనం", పూజ్య స్వామి యోగీశానందజీ మహరాజ్ "భక్తిని పెంపొందించు కోవడం ఎలా?", శ్రీమతి డాక్టర్ చిల్లర భవానీ దేవి, బాపట్ల, "నేటి విద్యావిధానంలో వివేకానంద స్వామి బోధనల ఆవశ్యకత?" అనే అంశాల మీద ప్రసంగించారు. తదుపరి, “అడిగినది చెపుతాం!” అనే అంశంతో, Call to the nation, పుష్పాంజలి పుస్తకాల నుండి స్వామీజీలు కోరిన భాగాలను బాలవిహార్ బాలలు అప్పచెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు.

తదుపరి పూజ్య స్వామి భీతిహరానందజీ భక్తి సంగీత కార్యక్రమాన్ని నిర్వహించారు.
















తరువాత ఐదవ సమావేశం బాలవిహార్ విద్యార్థినుల కోలాటంతో ప్రారంభమయింది. ఈ సమావేశంలో పూజ్య స్వామి పరిజ్ఞేయానందజీ "చేతులు ముడుచుకుని కూర్చోవడం కన్నా పొరపాట్లు చేయడమే మేలు", పూజ్య స్వామి సేవ్యానందజీ "సమస్యల్ని ఆధ్యాత్మికంగా ఎదుర్కోవడం ఎలా?", శ్రీ మంతెన సత్యనారాయణ రాజు, విశాఖపట్టణం - "నిరాకార సాకార భావాల సమన్వయం", డాక్టర్ నెమ్మాని రామగోపాల్, కోశాధికారి, రామకృష్ణ సేవాసమితి, బాపట్ల "సహనా వవతు, సహనౌభునక్తు..", పూజ్య స్వామి వేదవిద్యానందజీ "వివేకానందుడు - భక్తి", పూజ్య స్వామి భీతిహరానందజీ "మహాచార్య శ్రీ రామకృష్ణ" అనే అంశాల మీద ప్రసంగించారు.

ఆ తరువాత యతిపూజ జరిగింది. పిదప బాపట్ల సమితి ధ్యానమందిరం మరమ్మత్తులోనూ, భక్తసమ్మేళనంలోనూ పనిచేసిన కార్యకర్తలకు, దాతలకు సత్కారాలు జరిగాయి.

చివరిగా "రామకృష్ణ శరణం"తో మూడవ భక్త సమ్మేళనం ముగిసింది. భక్తులందరూ మరొకసారి హృదయాల నిండుగా ఆధ్యాత్మికతను నింపుకొని వెనక్కి తరలారు.

మూడు రోజుల పాటు, పన్నెండుమంది స్వామీజీలు, ఇద్దరు మాతాజీలు, 350 మంది భక్తులతో, భక్తసమ్మేళనం, సంస్థాగత సమావేశంతోపాటు, యువత కోసం 6 సమావేశాలు ఏర్పాటైన ఈ సభలలో మూడు సమితుల నుంచి, 150 మంది కార్యకర్తలు కలిసి పనిచేసి సింహభాగం ఏర్పాట్లు తామే నిర్వహించారు. సుమారు 5 లక్షల వ్యయంతో కార్యక్రమం పూర్తి అయింది.

జై శ్రీ రామకృష్ణ!

నివేదిక

అమిరపు నటరాజన్,

కార్యదర్శి, శ్రీరామకృష్ణ సేవా సమితి, బాపట్ల.













